క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్

ఏన్కూరు: విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెట్టాలని జిల్లా మార్కెటింగ్ అధికారి యంఎ అలీమ్ తెలిపారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కూరకుల సైదయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్, రాంబాబు, సులోచన పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత



మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ: పర్యావరణ పరిరక్షణ అందిరి భాధ్యత అని ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. తల్లాడలో స్థానిక పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, గ్రామ పంచాయతీ ఈఓ కృష్ణారావు, రవికుమార్, చాంద్‌పాషా, దారెల్లి బాబు పాల్గొన్నారు.

సత్తుపల్లి పీఆర్ డీఈఈగా వెంకటేశ్వరరావు



వెంకటేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పంచాయతీరాజ్ డీఈఈగా ఎ.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన వీఆర్ పురం, జూలూరు పాడు, సత్తుపల్లిలలో 11 సంవత్సరాల పాటు ఏఈగా పని చేశారు. పదోన్నతిపై డీఈఈగా బాధ్యతలు చేపట్టారు.

1,261 మంది రైతులకు రుణమాఫీ

వైరా: వైరా విశాల సహకార పరపతి సంఘం నుంచి రెండు విడతలలో 1,261 మంది రైతులకు రుణమాఫీ వర్తించినట్లు సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తెలిపారు. బుధవారం వైరాలో నిర్వహించిన సొసైటీ పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడతలో రూ.లక్ష లోపు 909 మందికి, రెండో విడతలో రూ. 1.50 లక్షలోపు 352 మంది రైతులకు రుణమాఫీ వర్తించినట్లు తెలిపారు. రెండు విడతల్లో కలిపి మొత్తం రూ.4,03,29,993 రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. సంఘం పరిధిలోని బ్రాహ్మణపల్లి (ఏజీ)లో గల ఒక ఎకరం 20 గుంటల భూమిలో షాపింగ్ కాంప్లెక్స్, టీఎస్ కాంప్లెక్స్‌పై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి తీర్మానం చేశారు. పాలడుగు, గొల్లపూడి గ్రామాల్లో నాబార్డు సబ్సిడీలో రెండు గోదాములు నిర్మించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్లు వెంకటకోటారెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సత్యనారాయణ, హనుమంతరావు, సెక్రటరీ బొల్లం రామకృష్ణ పాల్గొన్నారు.

రుణమాఫీలపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో పలువురు రైతులకు పలు కారణాలు చూపి రుణమాఫీ కాకుండా నిలుపుదల చేశారని దీనిపై ప్రభుత్వం విస్పష్ట ప్రకటన చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు అన్నారు. బుధవారం పార్టీ కోర్ కమిటీ సభ్యుడు నల్లమోతు తిరుమల రావుతో కలిసి ఆయన కొణిజర్లలో మాట్లాడారు. రుణాలు తీసుకున్న రైతులలో 80 శాతం మందికి రేషన్‌కార్డులు లేవన్నారు. కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల అధారంగా భూమి ఉన్న ప్రతి రైతు రుణాన్ని ప్రభుత్వం బేషరుతుగా మాఫీ చేయాలన్నారు.

భూమి తీసుకున్నారు.. పరిహారం ఇవ్వలేదు..

సత్తుపల్లిరూరల్: సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు ఇచ్చిన రైతులు పలువురికి పరిహారం అందక ఎదురుచూస్తున్నారు. సత్తుపల్లి మండలం యాతాలకుంటలో మొక్కలు, బోర్లకు పరిహారం చెల్లించినా 20మంది రైతుల భూమికి రూ.4.70 కోట్ల పరిహారం రావాల్సి ఉందని చెబుతున్నారు. గ్రామంలో ప్రాజెక్టుకు సంబంధించి కేసులు ఉన్న భూములను పక్కనపెట్టి తమకు పరిహారం చెల్లించేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి చొరవ చూపాలని రైతులు తుర్సా భాను చందర్, గడిపర్తి వెంకటేశ్వరరావు, వలసపల్లి రమేష్, బాల శ్రీనివాసరావు, జెర్రిపోతుల పిచ్చయ్య, వలసపల్లి నాగేశ్వరరావు కోరారు.

గోరింటా పూసింది

- ఆషాఢంలో ఇంటింటా గోరింట సందడి..
- ఎర్రగా పండిన చేతులతో సంబురం
- అందానికే కాక.. దివ్య ఔషధంగా ఉపయోగం

సత్తుపల్లిటౌన్: ఆషాఢమాసంలో గోరింటాకు చెట్టు ఎక్కడ ఉన్నా.. వెతికిమరీ ఆకులు తెచ్చుకొని మెత్తగా రుబ్బి చేతులు, కాళ్లకు మహిళలు అందంగా పెట్టుకుంటారు. ఎంతబాగా పండితే అంతగా వారి జీవితం సుఖసంతోషాలతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని నమ్మకం. ఈ వర్ష రుతువులో మహిళలు గోరింటాకు పెట్టుకోవటం ఆనవాయితీ. పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లి కూతుళ్లు ఆచరిస్తే ఆ ఇంట ఆనందాలు వెల్లివిరుస్తాయని, యువతులకైతే ఎర్రగా పండితే మంచి మొగుడు వస్తాడని పెద్దలు చెపుతుంటారు. గోరింటాకును స్నేహితులు, ఇరుగుపొరుగువారితో కలిసి పెట్టుకొని ఎర్రగా పండిన చేతులను చూసి మహిళలు మురిసిపోతుంటారు. ఇంటిళ్ల పాది ఒక అరిచేతికి ఒకరు ముద్దలుగా చేసి అరిచేతులు, చేతివేళ్లకు, కాళ్లకు పెట్టుకుంటూ సందడి చేస్తుంటారు. జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లోని ఇళ్లు, పరిసరాల్లో ఉండే గోరింటాకు చెట్ల నుంచి పోటీపడిమరీ గోరింటాకు కోసి పెట్టుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు.



గోరింటాకు పెట్టుకున్న చిన్నారి

రకరకాల డిజైన్లలో..

గోరింటాకును రెండు రకాలుగా తయారు చేస్తారు. ఈ ఆకులను రోటిలో వేసి మెత్తగా రుబ్బుతారు. ఇందులో కాస్తా చింతపండు, పెరుగు కలుపుతారు. ఇలా తయారైన గోరింటాకుతో చేతులు, కాళ్ల పాదాలపై మహిళలు వివిధ రకాల డిజైన్లలో పెట్టుకుంటారు. చిన్న పిల్లల నుంచి వయస్సు పైబడిన వారు వరకు ఆషాడమాసం వచ్చిందంటే మహిళలు ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకునేందుకు పోటీ పడతారు. ఈ ఆషాఢమాసంలో లేత గోరింటాకులను మెత్తగా రుబ్బిపెట్టుకుంటే బాగా పడుతుంది.



ఎర్రగా పండిన చేతులు

అందానికే కాదు.. ఆరోగ్యానికి..

గోరింటా అలంకరణకు, అందానికే కాకుండా ఆరోగ్యానికి సైతం ఉపయోగపడుతుందని ఆయుర్వేద, ఆరోగ్య వైద్యులు చెబుతున్నారు. బాగానూరిన గోరింటాకును నొప్పిగా ఉన్న కీళ్లకు పెట్టడం ద్వారా నొప్పులు అదుపు చేయవచ్చు. గోరింట విత్తనాలు దుర్వాసన తొలగించే డీయోరెంట్‌గాను, మహిళలకు రుతుక్రమాన్ని సరి చేసేందుకు గాను నిపుణుల సలహాలతో వాడుతుంటారు. గోరింటా పూలు సుఖనిద్రను పెంచి తలనొప్పులను తప్పిస్తాయి. గోరింట చెట్టు బెరడు పచ్చ కామెర్లను, కాలేయంవాపు తగ్గిస్తాయి. తర చూ నోటిపూతతో బాధపడేవారు గోరింటాకు కషాయం నోటిలో వేసుకొని పుక్కిలిస్తే తగిన ఫలితం లభిస్తుంది.

సాంప్రదాయంగా..



కోన్‌తో మంచి డిజైన్‌లలో పెట్టుకునే సౌలభ్యం ఉన్నా.. ఆషాఢ మాసంతో ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకే బాగుంటుంది. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవటం పూర్వం నుంచి తెలుగు వారి సాంస్కృతి, సాంప్రదాయంగా భావిస్తాం.

– చింతా దివ్యసాహిత్య, సత్తుపల్లి

ఎర్రగా పండేవరకు..



స్నేహితులతో పోటీపడి మరీ గోరింటాకు పెట్టుకుంటాం. ఎర్రగా పండేవరకు ఎంత సమయమైనా వేచిచూస్తాం. దీంతో చేతికి ఆందంతో పాటు ఆరోగ్య దాయకమని పెద్దలు చెబుతున్నారు. గోరింటాకు పెట్టుకోవటం చాలా ఇష్టం.

– తోట బేబి అభినయ, సత్తుపల్లి

చర్మవ్యాధుల నుంచి రక్షణ..



వర్షాకాలంలో నీటిలో తడవటం వల్ల కాళ్లు, చేతులకు వచ్చే చర్మవ్యాధులను గోరింటాకు యాంటీబయాటిక్‌గా పనిచేసి తగ్గిస్తుంది. గోరింటాకుతో గోళ్లకు అందంతో పాటు గోరుచుట్టు వ్యాధులు వంటివి రాకుండా కాపాడుతుంది. శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.

– పి.వసుమతీదేవి, వైద్యురాలు, సత్తుపల్లి

కేంద్ర అధికారుల బృందం పర్యటన



ఏన్కూరు: వననర్సరీని పరిశీలిస్తున్న కేంద్రబృందం సభ్యులు



మధిరరూరల్: మండల పరిషత్ సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

మధిరరూరల్/ఏన్కూరు: గ్రామీణ ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయనే విషయాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులు ఖమ్మంపాడు, నాచారంలో పర్యటించారు. దీనిలో భాగంగా బుధవారం మధిరలోని ఖమ్మంపాడు పీహెచ్‌సీని పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మధిర మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి.. మండల పరిషత్ నుంచి గ్రామాలకు ఏ విధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేస్తున్నారనే విషయాలను రికార్డుల ద్వారా పరిశీలించారు. అదే విధంగా ఏన్కూరులోని నాచారంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వననర్సరీని, పల్లెప్రకృతి వనాలను, డంపింగ్‌యార్డులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏన్కూరులో.. కేంద్రబృంద సభ్యులు ప్రధమ్, రిధమ్, కరణ్‌భాటి, సచిన్, భారతి, కుశల్, ఎపీఓ సూరయ్య పాల్గొనగా.. మధిరలో మనీష్ కుమార్, అశ్వని కుమార్, రోహిత్ కుమార్, వికాస్ కుమార్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు అవగాహన

ముదిగొండ: పాల ఉత్పత్తిదారులు ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ డీఆర్‌డీఏ పీడీ నూరుద్దీన్ అన్నారు. ముదిగొండలోని స్త్రీశక్తి భవనంలో గ్రామ దీపికలు, పాల ఉత్పత్తి కోఆర్డినేటర్లకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరా డైరీపై పాల ఉత్పత్తిదారులకు నమ్మకాన్ని కలిగించి ఎక్కువ మొత్తంలో సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. పాల డైరీని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు పాటుపడాలని సూచించారు. ప్రైవేట్ డైరీల కంటే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇందిరా డైరీ విధానాలు మెరుగ్గా ఉంటాయని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న నూరుద్దీన్

సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, ఐకేపీ శ్రీనివాసరావు, లక్ష్మణరావు, సీసీలు రామారావు, అనురాధ, నాగేశ్వరరావు, సైదులు, హరికృష్ణ, రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం



ట్రై సైకిల్‌ను పంపిణీ చేస్తున్న మల్లు నందిని, నాయకులు

ఎర్రుపాలెం: పేదల సంక్షేమమే ధ్యేయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. పలు గ్రామాలకు చెందిన 30 మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, నాయకులు తిరుపతమ్మ, నర్సింహారావు, కృష్ణారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం..

ముదిగొండ: రైతు రుణమాఫీని హర్షిస్తూ ముదిగొండలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి చిత్రపటాలకు మల్లు నందిని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముదిగొండ తహసీల్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ముదిగొండ సొసైటీ డైరెక్టర్ ప్రదీప్తబాబు, మాజీ జెడ్పీటీసీ నాగేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

ముదిగొండ: తెలంగాణ ఇంటర్‌మీడియట్ బోర్డు జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 20 వరకు గడువు పొడిగించినట్లు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్ గ్రూపులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం

మధిర: మధిర రామాలయం వీధిలోని ఓ ఇంట్లోకి బుధవారం విష సర్పమైన చెట్టెరిక పాము చేరగా.. కుటుంబీకులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది. ఇంట్లో మంచంపై చిన్నపిల్లలు ఆడుకుంటుండగా బయట నుంచి వచ్చిన పాము మంచం కోడుకు చుట్టుకుంది. దీన్ని గమనించిన యజమాని పిల్లలను బయటకు తీసుకురాగా.. స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ పామును బంధించి అడవిలో వదిలిపెట్టారు.

బైక్‌పై నుంచి పడి మహిళకు గాయాలు

తల్లాడ: బైక్‌పై నుంచి కిందపడి ఓ మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని మల్సూర్‌తండాలో బుధవారం చోటుచేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడుకు చెందిన కొనకళ్ల సీతాకుమారి తన భర్త మోటార్ సైకిల్‌పై తల్లాడ వైపు నుంచి కల్లూరు వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న రెండు లారీలను తప్పించబోయి అదుపుతప్పి కింద పడిపోయారు. దీంతో సీతాకుమారికి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.

రసాయనాలు కలిసిన నీరు తాగి గొర్రెలు మృతి

పెనుబల్లి: మండలంలోని లంకాసాగర్ క్రాస్ వద్ద రసాయనాలు కలిసిన నీరు తాగడంతో 20 గొర్రెలు మృతి చెందాడు. లంకాసాగర్ క్రాస్ వద్ద బోలె రాంబాబు బుధవారం 200 గొర్రెలను మేపుతున్నాడు. అదేసమయాన పెట్రోల్ బంక్ సమీపాన బొగ్గు బ్లాసింగ్‌కు ఉపయోగించే రసాయనాలు కలిగిన లారీలు ఆపారు. అయితే, కొన్ని లారీల నుంచి రసాయనాలు లీక్‌కాగా, అక్కడి వర్షపు నీటిలో కలిశాయి. ఈ నీటిని తాగిన 20గొర్రెలు మృతి చెందిన నేపథ్యాన సింగరేణి యాజమాన్యం బాధితులకు పరిహారం చెల్లించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకుడు తిరుపతిరావు తదితరులు డిమాండ్ చేశారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

తల్లాడ: నెల రోజుల క్రితం మల్సూర్‌తండాకు చెందిన భూక్యా రాంబాబు రూ.16వేల విలువైన తన మొబైల్ ఫోన్‌ను పెండ్లి రిసెప్షన్‌లో పోగొట్టుకున్నాడు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం సీఈఐఆర్ నూతన సాంకేతిక విధానం ద్వారా ఎస్సై బి.కొండల్‌రావు మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ: మండలపరిధిలోని గోకినేపల్లిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గోకినేపల్లి, మేడేపల్లి ఏరియల్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ముదిగొండ సబ్ స్టేషన్ ఏఈ ఎం.శ్రీనివాస్ ఒక ప్రటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహరించాలని కోరారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత



స్టేషనరీ అందుకున్న విద్యార్థులతో సాధిక్ అలీ, ఉపాధ్యాయులు

కల్లూరు: తోపుడుబండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు రూ.లక్ష విలువైన స్టేషనరీ బుక్స్ అందజేశారు. ప్రతీ విద్యార్థికి డైరీ, టేబుల్ బుక్స్, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ నిఘంటువులు, చూసి రాత కాపీలు, 6 చొప్పున నోట్‌బుక్స్, విద్యార్థినులకు బుక్స్‌తో పాటుగా సానిటరీ నాప్కిన్లు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్‌కే సాధిక్ అలీ, హెచ్ఎం పత్తిపాటి నివేదిత, స్టాఫ్ సెక్రటరి మోదుగు వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ నాగలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపులేటి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం



నోట్‌పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం ప్రభుదాస్

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కిష్టారం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొండా ప్రభుదాస్ బుధవారం పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు రూ.8వేల సొంత ఖర్చులతో సంవత్సరానికి సరిపడా నోట్‌పుస్తకాలు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ నరుకుళ్ల విజయకుమారి, ఉపాధ్యాయులు శ్రీలత, అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

ఏన్కూరు: మండలంలోని ఆరోగ్యకేంద్రానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండడంతో స్పందించిన అరికాయలపాడు ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వర్లు తన సొంత ఖర్చులతో గ్రావెల్ తోలించి రహదారిని బాగు చేయించారు. దీంతో ఆయనను గ్రామస్తులు అభినందించారు.

యూనిఫాం పంపిణీ

మధిర: మధిర మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కమిషనర్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ వెంకటేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్ రేవతి పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎస్వీ అకాడమీ పాఠశాలలో బుధవారం విద్యార్థి సంఘం ఎన్నికలను నిర్వహించారు. తరగతుల ప్రతినిధులుగా 20 మంది, పాఠశాల ప్రతినిధులుగా నలుగురు విద్యార్థులు పోటీ చేయగా ఎన్నికల్లో 331 మంది విద్యార్థులు ఓట్లేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువను ఆపాఠశాల చైర్మన్ మిర్యాల శ్యామ్ ప్రసాద్ వివరించారు. కరస్పాండెంట్ నాగేశ్వరరావు, హెచ్ఎం సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవీ మాతకు ఆషాఢ పూజలు

పెనుబల్లి: వాసవీ మాతకు మహిళా భక్తులు బుధవారం ఆషాఢ పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసం ఏకదశి సందర్భంగా పెనుబల్లి మస్‌పీ కాలువ వద్ద దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో మండలానికి చెందిన భక్తులు అమ్మవారికి చీర.. సారె పూలు పండ్లు సమర్పించి పూజలు చేశారు.

సీసీరోడ్డు వేయాలని నిరసన



నాట్లు వేసి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

కారేపల్లి: మండల పరిధిలోని పాటిమీదిగుంపు గ్రామంలో సీసీ రోడ్లు వేయాలని సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లను సీపీఎం బృందం పరిశీలించి మాట్లాడారు. పాలకులు మారినా.. రోడ్ల దుస్థితి మాత్రం మారడం లేదన్నారు. చినుకు పడితే రోడ్లన్ని అధ్వానంగా మారుతున్నాయని, ఇంట్లో నుంచి బయటకువెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నరేందర్, సూరబాక ధనమ్మ, సర్వయ్య, వెంకన్న, గ్రామస్తులు సుస్మిత, బుజ్జమ్మ, మోహన్‌బాబు, వెంకటనర్సమ్మ, అనసూయ, కోటమ్మ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు రిజర్వాయర్ ఆయకట్టు రైతుల సమావేశం

వైరా: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనల మేరకు గురువారం వైరాలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఆయకట్టు పరిధిలోని రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని.. ఆయకట్టు పరిస్థితి తదితర విషయాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట బుధవారం గ్రామానికి చెందిన బాధితురాలు మగినం వీరమ్మతో కలిసి సీపీఎం కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించారు. ఇటీవల ఇంటి విషయంలో జరిగిన ఘర్షనలో తల్లి కుమారులపై ఇచ్చిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తిరిగి తల్లిపైనే ఎస్సై కేసు నమోదు చేశారని పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఆరోపించారు. అక్రమ వీలునామా సృష్టించి కన్న తల్లిని ఇంట్లో నుంచి వెళ్లకొట్టిన కొడుకులపై కేసు ఎందుకు పెట్టలేదని ఎస్సైని ప్రశ్నించారు. పోలీసుల తీరుకు నిరసనగా తాము ధర్నా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో స్పందించిన ఎస్సై పి.వెంకటేష్ కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు సంజీవరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు, జోగయ్య, వెంకటేశ్వర్లు, టెన్నిసన్, వెంకట్రామయ్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మధిర: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కోలేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఎన్నికల సమయంలో హామీలను వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సివై పుల్ల య్య, అర్జున్ రావు, మధిర మండల కార్యదర్శి యలదండి బాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కూలీల డిమాండ్లను పరిష్కరించాలి

ముదిగొండ: కూలీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని, వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సీపీఎం మండల కార్యదర్శి పురుషోత్తం, రైతు సంఘం మండలాధ్యక్షుడు ఉపేందర్, వివిధ పార్టీల నాయకులు మల్ల య్య, రామారావు, సంగయ్య, భద్రయ్య, సతీష్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

చింతకాని: పాక్షిక పక్షవాతం, శారీరక అంగవైకల్యం కల్గిన పిల్లల కోసం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత తెలిపారు. బుధవారం మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో పాక్షిక పక్షవాతం, ఇతర శారీరక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ప్రత్యేకంగా ఫిజియోథెరపీ సేవలు అందజేస్తున్నట్లు.. అవసరమైన వారికి సహాయ పరికరాలు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షకురాలు లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజమే

ఏన్కూరు: వృత్తిలో పదవీవిరమణ సహజమేనని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీరమణ పొందిన హెచ్ఎం పాందురంగయ్య సన్మాన కార్యక్రమం నిర్వహించగా.. రవి హెచ్ఎంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి జయరాజు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చింతరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం..

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి మధిర మండలానికి బదిలీ కాగా, జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు పీవీఎస్ శేఖర్ పదవీ విరమణ చెందారు. బుధవారం వీరికి ఆయా పాఠశాలల హెచ్ఎంలు కంచర్ల శ్రీనివాసరావు, జీవీఎస్ రాజు, ఉపాధ్యాయులు బదిలీ టీచర్లను శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలకు అందించిన సేవలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగన్న ఆశయాలు సాధించాలి

కొణిజర్ల/కారేపల్లి: భూపోరాట యోధుడు పూనెం లింగన్న ఆశయ సాధనకు నేటి యువత పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీమ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ తెలిపారు. బుధవారం కొణిజర్ల మండలంలోని రామనరసయ్య నగర్‌లో, కారేపల్లి మండలంలోని పేరుపల్లి గ్రామంలో ఎన్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన లింగన్న సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బాషా, పఠాన్ ఖాసీమ్ ఖాన్, నాగేశ్వరరావు, శంకర్, సీతయ్య, దస్రు, నాగులు, ఉపేందర్, ఎన్డీ నాయకులు శ్రీనివాసరెడ్డి, జానికి, గురవయ్య, సుగుణ, చంద్రయ్య, మంగమ్మ, రామనాథం, రాములు, వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోరంట్ల మృతి పార్టీకి తీరనిలోటు

ఏన్కూరు: గోరంట్ల సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన గోరంట్ల మృతదేహన్ని బుధవారం సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, మండల కార్యదర్శి రంజిత్ కుమార్, వీరభద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలి



పులిప్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వైరారూరల్: ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. మండలంలోని విప్పలమడక గ్రామంలో బుధవారం ఇటీవల మృతిచెందిన సీపీఎం సీనియర్ నాయకులు ముత్తమాల పులిప్ సంస్కరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచులు జాన్‌పాపయ్య, కృష్ణారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.